# మాతృప్రేమ

“ఆమె” వ్యక్తిగత మనోభావాలు, ఆశలు, ఆనందాలు, ఆదర్శాలు, అనుభవాలు, అరమరికలు, ఆక్రందనలు, ఆవేశాలు అన్నీ వేరే ఎవ్వరికీ అంతు అర్థం కానివి.

ఆమె మనసు పరి పరి విధాల ఆలోచనలతో ఆంధోళన పడుతుంది "ఎందుకీ మనోవ్యథ? ప్రశాంతమయిన ప్రదేశానికి పోయి మనశ్శాంతి పొందాలన్న ఆశ ఎన్నటికో ఎప్పటికి తీరుతుందో?

భగవత్ సృష్టిలో ప్రతీది ఆనందాన్ని స్తాయి. కాని అది ఆనందించగలగడంలోనే ఉంది. నాకు స్వాధీనం కాకుండా ఉంది. ఒక వ్యక్తి మనోభావము మరివొకరికి అర్థం కాదేల? ప్రశాంతం నిశ్శబ్దం అది కొంత సేపే భరించగలం వ్యక్తి తనకి కావలసిన విధంగా జీవితాన్ని మలుచుకోలేడు ఎందుకు? ఇతరుల కోసం తన సర్వస్వాన్ని అర్పిస్తాడు! ఇతరుల కట్టుబాట్లతో జీవితాన్ని పూర్తిగా ఆహుతి అవుతాడు ఎందుకు? స్వతంత్ర జీవితం ఎవ్వరికి? సృష్టిలో ఏ జీవికి స్వేచ్ఛ లేదేమో! ప్రతి జీవిభయంతో జీవించాలి. మరి మార్గమేమిటి? అని ఆమె విచారిస్తుంది.

"అతడు" నా ఇష్టం వచ్చినట్లు నన్ను ఎందుకు ఉండనీరు? హాయిగా గడుపుదామంటే ఈ సంఘం కట్టుబాట్లు, నీతి నియమాలు, భార్య పిల్లలు, తల్లి తండ్రులు, అన్నదమ్ములు, అతిధులు ఇవన్నీ ఎవరి కోసం? ఈ క్షణం మధురంగా గడిచిపోతే చాలు! నా జీవితం ఊహాలోకంలో గాలిలో ఎగిరిపోతున్న ఎండుటాకులా ఉంటె ఎంత మధురంగా ఉంటుంది. ఓ ప్రక్కన మధుపానం మరో ప్రక్కన వయ్యారాలొలికే స్త్రీ! ఏ స్త్రీ అయితేనేమి? ఆనందం ఇచ్చినంతసేపు. ఈ ప్రపంచంలో మనుష్యులకు బుద్ధిలేదు ఏదో వొ టి అవతలవాళ్లని తప్పు పట్టడమే. వాళ్లే తెలీకుండా ఏం తప్పు చేసినా ఫరావాలేదు!

"ఆమె" ఈ జన్మలో ఇలాగున అనుభవించాలని శాసించినదెవరు? ఈ జీవితానికి అన్వయమేమి?

ఎందులకు నాకీ శిక్ష? . . .

జీవితమంతా త్యాగమేనా?

నా మనో వ్యాకులానికి కారణం ఏమిటి?

అహాంని జయంచి సర్వాన్ని కోల్పోయిన నా జీవితాన్ని ఎవరు అర్థం చేసుకోగలరు?

మూడు అక్షరాలతో త్యాగం అంటె సరిపోతుందా? ప్రతి క్షణం ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం లేదా? ప్రేమను పొందాలనే ఆశను నిరాశగా పరిణమించిన



ఎ. సులోచన సింహాద్రి

జీవనేమో. స్త్రీ అంటెనే చులకన అందరికీ

★★★★★

"స్త్రీ" శాంతమూర్తి.

త్యాగశీలి.

మాతృమూర్తి ప్రళయ స్వరూపిణి. ఆమెలో సహనం నశించిపోతే ఎంతటి దారుణానికైనా దారితీస్తుందో కదా! పురుషుడు ఆమె ప్రేమను త్యాగాన్ని అర్థం చేసుకొని ఆమెను ఒక వ్యక్తిగా ప్రాముఖ్యత ఇచ్చిన నాడే జీవితాలు సుఖపడతాయి.

పురుషునిలో అహంభావము నశించాలి. పురుషుడు స్త్రీ అనే బేధం లేకుండా మానవు లందరూ ఒక్కటిగా పరిగణించిననాడే దేశం బాగుపడుతుంది. భావిపౌరులను తీర్చి దిద్దడంలో తల్లిగా స్త్రీదే మొదటి స్థానం.

★★★★★

"అతడు" మధుపానం చేసి మైమరచి నిదురపోయాడు. ఆ మూసిన కనలు వాస్తవాన్ని ఏమి చూడలేవు కదా! ఊహాలోకం, స్వప్నలోకం మధురిమలు గాఢనిదురలో ప్రళయం వచ్చినా కదలని మనిషి.

★★★★★

అలాగే ఓ రోజు <u>అతను</u> మైమరచి నిదురించాడు.

"ఆమె" క్షణం ఒక యుగంలా గడుపు తూంది. ప్రేమ నెఱుగని అభాగిని. తన బాధ్యతనెఱిగి భర్త పిల్లలు, భాందువులు, స్నేహితులు వారి స్థానాన్ని గుర్తిస్తూ జీవిస్తున్నది. <u>ఆరోజు</u> అలసిపోయిన మనసుతో నలిగిన చీర, చేతి మీద పగిలిన గాజులు, గీరుకున్న రక్త చారికలు, వీడిన కురులు మంచం ప్రక్కన పడి ఉన్నాది. ఆమె ముక్కుపుటాల నుండి ఉచ్ఛ్వాస నిశ్వాసలతో అదిరి పోతూ ఆవేశంతో ఒక్కసారిగా ఊగి పోయింది.

మహా ప్రళయం విజృంబించింది. దీనికి పరమావధి లేదు.

తన పరిస్థితులు తలుచుకొని దుఃఖం పొంగి పొరలింది. ప్రతి రాత్రి ఇదే తంతు. ఆమె ఆశలన్నీ అంతరించినవి ఆ నిశ్శబ్దాన్ని చీల్చుకొని రైలు కూత వినబడింది. తృళ్ళిపడింది.

ఆ రోజు ఆ రాత్రి ఆ క్షణం ఆమె జీవితాన్ని ఇక ఎదుర్కోలేక అంతం చేసుకోవాలని నిర్ణయానికి వచ్చి నిస్పృహతో ఒక్కసారిగా లేచింది. మళ్ళీ నిస్సత్తువుగా నేలమీద పడిపోయింది. నలిగిన మల్లెలు క్రూరంగా నవ్వేయి. భర్త శ్వాస నుండి భరించరాని మదువు వాసన మరింతగా ఆమెను కలవరం పెట్టాయి.

ఆ క్షణంలో ఆమెకు కావలిసినది జీవితంలో ఎప్పటికీ నిదురపోయే విశ్రాంతి. ఎనలేని శక్తి తెచ్చుకొని భర్త ముఖాన్ని పరిశీలించి ప్రశాంతంగా నిదురపోతున్న భర్తని చూసి అంతకు ముందే క్రూరంగా ప్రవర్తించిన భర్తతో ఇంత ప్రశాంతం ఎట్లా వచ్చిందా అనుకుంది.

భర్తే దైవమని నమ్మిన స్త్రీ తన జీవితం ఇలా ఉంటుందని ఊహించలేదు. ఏమి ఎఱుగని పసి హృదయాలు నిదురలో నున్నారు. <u>ఆమె</u> తలుపు తీసికొని వెనుకకు తిరిగి పసివాళ్లను వదలలేక ఒకసారి పరికించి త్వరగా అడుగులు వేస్తూ అడుగులు తడబడుతూ తన అంతిమక్షణం ఆత్మహత్యతో ముగించలానే దృఢనిశ్చయంతో పరుగిడింది. అంతిమశ్వాస రైలు పట్టాల మీద విడవాలని ఆ నిశ్శబ్దంలో వేగాన్ని హెచ్చించింది.

అమ్మా! అమ్మా! అమ్మా!........ అనే పిలుపులు ఆ పసిపిల్లల ఆక్రందనలు వినబడుతున్నట్లనిపించింది. ఉన్నట్టుండి పిడుగు పడినట్లయింది. తన హృదయం కంపించింది. మాతృహృదయం తల్లడిల్లి కరిగిపోయింది... తనుపోతే ఆ పిల్లల గతి ఏంకాను... అని వాపోయింది.

శక్తిని గూడదీసుకొని వెనకకు పరుగిడి వడి వడిగా ఇల్లు చేరుకొని తన పిల్లల ప్రక్కన వాలిపోయింది.

వారిని తన వొడిలో చేర్చుకొని హృదయానికి హత్తుకొని ముద్దాడి వారి అమాయక హృదయాలను ఎఱుగక తను చేసిన తప్పు తెలుసుకుంది.

అలసటలో నిదురించెను.

★★★

ఆహా!... మాతృప్రేమ విలువ ఎటువంటి మహాత్యం కలదో కదా!...

అతడు ఆమె లేనిదే ప్రపంచమే లేదు. ★★

